
సాక్షి
కాకినాడ

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023



నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం : సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి పీ చినతమ్మారావు, లతా మల్లేశ్వరి (అల్లూరి జిల్లా) శనివారం రూ.1,01,116 విరాళాన్ని సమర్పించారు.



డెల్టాలకు నీరు విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం తూర్పు డెల్టాకు 4,700, మధ్య డెల్టాకు 2,200, పశ్చిమ డెల్టాకు ఏడు వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు.

మృత్యుపాశం



చేస్తున్న పనిలో ఎంతో అనుభవం ఉన్నా.. పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించలేకపోయారు.. మృత్యు దేవత తమ తలల పైనే.. విద్యుత్ తీగల రూపంలో 'పాశం' పట్టుకుని కాచుకుని ఉందని తెలుసుకోలేకపోయారు.. ఫలితంగా మూడు నిండు ప్రాణాలు అక్కడికక్కడే గాల్లో కలసిపోయాయి. - 8లో▸



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

కాకినాడ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 18510 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
తుని	రూ. 900/-	కాకినాడ సిటీ	రూ. 930/-
ప్రత్తిపాడు	రూ. 885/-	కాకినాడ రూరల్	రూ. 930/-
జగ్గంపేట	రూ. 885/-	పెద్దాపురం	రూ. 850/-
పిఠాపురం	రూ. 745/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

24-09-2023

న్యూస్‌రీల్

రైతు భరోసా కేంద్రాల్లో పోస్టులకు 25 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

కాకినాడ సిటీ: ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణకు రైతు భరోసా కేంద్రాల్లో టెక్నికల్ అసిస్టెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లను రెండు నెలల కాంట్రాక్టు పద్ధతిని నియమించనున్నారు. ఇందుకు దరఖాస్తులు ఇప్పటికే ఆహ్వానించినట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శనివారం తెలిపారు. ఈనెల 22న దరఖాస్తులను జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా పరిశీలించి వెబ్‌సైట్‌లో ప్రదర్శించామన్నారు. ఈనెల 25వ తేదీ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది, మధ్యాహ్నం 2 నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ అభ్యర్థులు, 26న హెల్పర్స్ అభ్యర్థులకు కలెక్టరేట్ ఆవరణలోని విధాన గౌతమి మీటింగ్ హాలులో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలు, అనుభవ పత్రాలు తీసుకు రావాలని జేసీ సూచించారు.

స్కూల్‌గేమ్స్ నిర్వహణలో ద్వితీయ స్థానం



విజయవాడలో సురేష్‌కుమార్ నుంచి పురస్కారం అందుకుంటున్న జిల్లా ప్రధానకార్యదర్శి ప్రసాద్

కరప: ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. అండర్-14, అండర్-17 విభాగాల్లో 120 అంశాలలో 171 పాయింట్లతో ఈస్థానం సంపాదించింది. విజయవాడలోని ఎస్ఎస్‌సీ భవనంలో శనివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరిగిన డిస్ట్రిక్ట్ స్కూల్‌గేమ్స్ కార్యదర్శుల సదస్సులో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఈ మేరకు ప్రకటించారు. పెద్దాపురప్పాడు హైస్కూలు పీడీ, ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి టీవీఎస్‌వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలిపారు. గతేడాది ఉమ్మడి జిల్లా ద్వితీయ స్థానం పొందడంతో తనకు స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ అవార్డును అందజేసినట్టు పీడీ పేర్కొన్నారు.

రూ. 3.40 లక్షల విలువైన సరుకు జప్తు

కాకినాడ సిటీ: పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాకు సంబంధించి అయిదు కేసులను విచారించి సీజ్ చేసిన రూ 3,40,524 విలువైన సరుకును అధికాలు జప్తు చేశారు. ఈమేకరు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్‌పీ షాపు డీలరుకు రూ 5 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ మొత్తం పౌరసరఫరాల ఖాతాకు జమవుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

25న నోటరీ అడ్వకేట్ల సమావేశం

కాకినాడ లీగల్: ఈనెల 25న జిల్లాలోని నోటరీ అడ్వకేట్ల సమావేశానికి హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ పి.రామలక్ష్మి పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం నిర్వహిస్తామని జిల్లా రిజిస్ట్రార్ తెలిపారు.

రత్నగిరికి భక్తుల తాకిడి

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. సుమారు 20 వేల మంది భక్తులు సత్యదేవుని దర్శించి పూజలు చేశారు. స్వామివారి వ్రతాలు 1000 జరిగాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షలు ఆదాయం సమకూరింది. రత్నగిరిపై సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా నిర్వహించారు. పండితులు ఉదయం పది గంటలకు సత్యదేవుడు, అమ్మవారి ఉత్సవమూర్తులను తిరుచ్చి వాహనం మీద ప్రతిష్ఠించి తూర్పు రాజగోపురం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి స్వామి, అమ్మవార్లను వేదమంత్రాల నడుమ మూడు సార్లు ఆలయ ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా ప్రధానాలయానికి చేర్చారు.



రిప్ కరెంటు అలలు

రిప్‌పాటులో ప్రాణాపాయం

- **కడలి కెరటాల్లో పొంచిఉన్న ప్రమాదం**
- **రిప్ కరెంటు ప్రవహిస్తే ప్రాణాలకు ముప్పు**
- గణనాథుని విగ్రహ నిమజ్జనాల వేళ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిక
- ప్రమాదకర ప్రాంతాల్లో నిమజ్జనాలకు నో ఎంట్రీ

పిఠాపురం: గణపతి నవరాత్రులు ముగుస్తున్నాయి. అందరి దృష్టి వినాయక విగ్రహ నిమజ్జనాలపైనే ఉంది. తొలి రోజు నుంచి నిమజ్జనాలు ప్రారంభమైనా తొమ్మిదో రోజు భారీ విగ్రహాలను ఎక్కువగా నిమజ్జనం చేయడం ఆనవాయితీ. జిల్లాలోని ఉప్పాడ సాగర తీరం ఏటా ఈ నిమజ్జనాలకు వేదిక అవుతుంది. కాకినాడ పరిసరాల్లో పెద్ద విగ్రహాలు ఇక్కడే నిమజ్జనం చేస్తుంటారు. గత ఏడాది నిమజ్జన వేడుకల్లో ప్రమాదాలు సంభవించి ముగ్గురు మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ఈసారి పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా రిప్ కరెంటు కెరటాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.

రాకాసి అలలకు బలి

సాగరతీరంలో అలల్లో దాగి ఉంటే రిప్ కరెంట్ (చీలిక ప్రవాహాలు)పై నిమజ్జనోత్సవ వేళ అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. ఈ కెరటాలు ప్రాణాలను బలిగొంటున్నాయి. అలల మాటున పొంచి ఉండి ఒక్క సారిగా దాడి చేసి పెను విషాదాన్ని సృష్టిస్తున్నాయి. ఏమరుపాటుగా ఉంటే సముద్రంలోకి లాగేస్తుంటాయి. తూర్పు తీరంలో ఆగస్టు- అక్టోబర్ నెలల మధ్య రిప్ కరెంట్ అలలు ఎక్కువగా ఉంటాయని సముద్ర పరిశోధకులు నిర్ధారించారు. కాకినాడ నుంచి విశాఖపట్నం వరకు ఉన్న తీర ప్రాంతంలో ఇవి ఎక్కువగా ఏర్పడుతున్నట్లు గుర్తించారు.



నిమజ్జనాలకు సిద్ధమైన ఉప్పాడ తీర ప్రాంతం



ఉప్పాడలో నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సత్యనారాయణ

ఇప్పటికే వీటి ధాటికి ఎక్కువ మంది గురై మృత్యువాత పడ్డారు. ఉప్పాడ తీరంలో గతేడాది జరిగిన ప్రమాదంలో ముగ్గురు రిప్ కరెంట్ వల్లే చనిపోయారని భావిస్తున్నారు.

ముందుగా గుర్తించేందుకు ప్రయోగాలు

ఇప్పటి వరకు రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో సుమారు 370 మంది వరకు రిప్ కరెంట్ వల్ల ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. **రిప్ కరెంట్‌ను కనుగొనడానికి ఏయూ, ఇస్రో సంయుక్తంగా సముద్ర ప్రాజెక్టును నిర్వహిస్తున్నాయి. ఈ పరిశోధకులు సముద్ర అలలను కెమెరాల ద్వారా** నిత్యం గమనిస్తూ ప్రత్యేక పరికరం ద్వారా అలల తరంగం ఎత్తు దిశ సమయాన్ని లెక్కిస్తారు. తద్వారా భవిష్యత్తులో రిప్ కరెంట్ ఎక్కడ ..ఎలా ఏర్పడతాయో గుర్తించి ముందస్తు హెచ్చరికలు జారీ చేసేలా ప్రయోగాలు చేస్తున్నారు.

ఆదమరిస్తే అంతే సంగతి

గతేడాది ఉప్పాడలో ముగ్గురు యువకులు మృతి చెందిన ప్రాంతం రిప్ కరెంట్ ఉత్పత్తయినదేనని గుర్తించారు. అక్కడ ఏలేరు కాలువ సముద్రంలో కలుస్తుంది. సముద్రం కొంత ఒంపు తిరిగి కూడా ఉంటుంది. అక్కడ వచ్చే కెరటాలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. ఇటు నుంచి అటు నుంచి ఒకేసారి కెరటం రావడం రెండు ఢీ కొనడం వల్ల రిప్ కరెంట్ (స్క్వేర్ అలలు) ఏర్పడి తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తాయి. వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసే సందర్భంలో అలల ఉధృతి తక్కువగానే ఉన్నా ఉప్పుటేరు ఉధృతి ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో సముద్ర అలలు ఒక్కసారిగా పెరగడంతో రెండు కలిసి రిప్ కరెంట్‌గా మారి ప్రాణాలను బలిగొనే ప్రమాదం ఉంటుంది. అటువంటి ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి నిమజ్జనాలు చేయకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

రిప్ కరెంట్ అంటే

- బలమైన అలల మధ్య ఇరుకైన ప్రవాహాన్ని రిప్ కరెంట్ అంటారు.
- ఇవి మనిషిని ఒక్కసారిగా లోతైన ప్రదేశంలోకి బలంగా లాగేస్తాయి.
- సముద్ర గర్భంలో సుదూర ప్రాంతలో గాలి ద్వారా ఏర్పడిన అలలు నీటి అడుగున బలమైన ప్రవాహంగా దూసుకు వస్తాయి.
- ఈ అలలు తీరానికి వచ్చే సరికి సముద్రం అడుగు భాగాన అత్యంత బలమైన ప్రవాహం ఏర్పడుతుంది.
- ఆ ప్రవాహంలో ఎవరున్నా రెప్పపాటులో కడలిలో కలిసి పోతారు.
- తీరానికి వచ్చే కొద్దీ వేగం అధికమై తరంగాలు ఏర్పడతాయి.
- తిరిగి కెరటం వెనక్కి సముద్రంలోకి వెళ్లేటప్పుడు ఏర్పడే తీవ్రత అంతా ఇంతా కాదు. దానినే రిప్ కరెంట్ అంటారు.
- కరెంట్ షాక్ కంటే ఎక్కువగా ప్రభావం చూపి తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తాయి.
- రెండు సముద్రాలు లేదా రెండు ప్రవాహాలు కలిసే చోట ఇవి సంభవిస్తాయి.
- కాకినాడ నుంచి విశాఖ వరకు ఉన్న తీర ప్రాంతంలో ఉప్పుటేరులు కలిసే కాలువల దగ్గర రిప్ కరెంట్ అలలు ఏర్పడుతుంటాయి.
- రిప్ కరెంట్ ప్రవాహ వేగం సెకనుకు 2 నుంచి 8 అడుగుల వరకు ఉంటుంది. ఇది అల చీలికలో ఒడ్డుకు సమాంతరంగా 10 నుంచి 20 అడుగుల వెడల్పుతో ఏర్పడుతుంది.

ప్రమాదకర ప్రదేశాలను గుర్తించాం



ఉప్పాడ హార్బర్ నిర్మాణ ప్రాంతానికి అనుకుని ఉన్న తీరం చాలా ప్రమాదకర ప్రదేశం. అందుకే అక్కడ నిమజ్జనాలను నిషేధించాం. ఇతర ప్రాంతాల్లో ఈ ప్రక్రియ నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేశాం. ఈఏడాది బందోబస్తు పటిష్ఠం చేస్తున్నాం. ముఖ్యంగా ఉప్పుటేరులు సముద్రంలో కలిసే చోట అలలు తక్కువగా ఉన్నా క్షణాల్లో ప్రమాదకరంగా మారుతుంటాయి. కాకినాడ శివారు లైట్‌హౌస్ నుంచి కొత్తపల్లి మండలం కోనపాపపేట వరకు ఉన్న ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తున్నాం. మూలపేట, సుబ్బంపేటల్లో నిమజ్జనానికి వీలుగా సిద్ధం చేశాం. ఇక్కడే నిమజ్జనాలు చేసి సహకరించాలి.

– వైఆర్‌కే శ్రీనివాస్, సీఐ, పిఠాపురం.

నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనాలు

పోలీసులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనాలు చేయాలి. నిబంధనలు కాదని ఇతర ప్రాంతాల్లో చేస్తే చర్యలు తీసుకుంటాం. ఎంతో భక్తి పూర్వకంగా నిర్వహించే వినాయక నిమజ్జనాల్లో అపశ్రుతులు దొర్లకుండా ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించాలని కోరుతున్నాం. తద్వాత విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి. నిమజ్జనాలకు గట్టి ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రమాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నాం.

– ఎస్‌వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్డీఓ

సత్యదేవుని సన్నిధిన కొత్త సేవలు

- ప్రతి గురువారం నిజరూప దర్శనం
- సోమవారం 'ముత్తంగి సేవ'
- దేవస్థానం ఈఓ ఆజాద్ వెల్లడి

అన్నవరం: రత్నగిరిపై శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో రెండు కొత్త సేవలు త్వరలో ప్రారంభం కానున్నాయి. గురువారం సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి, శంకరుల నిజరూప దర్శనం, సోమవారం స్వామి, అమ్మవారు, శంకరులకు ముత్యాల కవచాలతో 'ముత్తంగి సేవ' దర్శనం లభించనుంది. దేవస్థానం ధర్మకర్తల మండలి తీర్మానం మేరకు ఈ సేవలకు అనుమతిస్తూ దేవదాయ, ధర్మాదాయశాఖ ఆదేశాలిచ్చినట్లు దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ అజాద్ శనివారం తెలిపారు. ఇప్పటి వరకు నిజరూప (శిలారూపం) దర్శనం 27 రోజులకు ఒకసారి స్వామివారి జన్మనక్షత్రం మఖ నక్షత్రం నాడు మాత్రమే అవకాశం ఉంది. అది కూడా తెల్లవారుజామున 2 గంటల నుంచి 5గంటల వరకూ మూలవిరాట్‌ల అభిషేకం సమయంలో మాత్రమే. తాజా ఉత్తర్వుల ప్రకారం ప్రతి గురువారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవారు, శంకరుల నిజరూప దర్శన భాగ్యం కలగనుంది.

ప్రతీ సోమవారం ముత్తంగి సేవ

సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మీ సత్యవతీదేవి, లింగాకారంలోని ఈశ్వరునికి ప్రతి సోమవారం ముత్యాల వస్త్రాలతో అలంకరించి ముత్తంగి సేవ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌కు చెందిన ముత్తంగి తయారీ నిపుణుడు సుధీర్ చరణ్, కుటుంబ సభ్యులతో ముత్యాల వస్త్రాలు తయారు చేయించి సమర్పించేందుకు దేవస్థానం వ్రతపురోహిత సంఘం అంగీకారం తెలిపింది. ఇందుకు రూ.8 లక్షలు ఖర్చు అవుతోంది. సగం మొత్తాన్ని వారికి పురోహితులు అందచేశారు. దసరా నాటికి ముత్యాల వస్త్రాలు (ముత్తంగి) తయారు చేయాలని ఈఓ ఆదేశించారు. విజయదశమి నాటికి ముత్తంగి లను స్వామి, అమ్మవార్లకు అలంకరించాలని ఈఓ చెప్పారు. తరువాత ప్రతి సోమవారం ముత్తంగి అలంకరణలో స్వామి, అమ్మవారు, శంకరుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు.



సత్యదేవుని ప్రదక్షిణ దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు



సత్యదేవునికి తయారు చేయించే 'ముత్తంగి వస్త్రాల నమూనా'

రూ.300 టిక్కెట్‌తో ప్రదక్షిణ దర్శనం

ఇకపై రూ.200తో టిక్కెట్ శీఘ్రదర్శనం మాత్రమే ఉంటుంది. రూ.300 టిక్కెట్ తీసుకున్న వారిని ప్రదక్షిణకు అనుమతిస్తారు. త్వరలోనే ప్రదక్షిణ దర్శనంలో నాలుగు మూలలా దేవతా మూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. విగ్రహాలను విరాళంగా అందచేయాలని దాత, సప్తగిరి హేచరీస్ అధినేత సత్తి సూర్యనారాయణ రెడ్డి (పెదబాబు)ను అధికారులు కోరారు. ఇప్పటి వరకు రూ.2వేల టిక్కెట్‌తో ఆయుష్యహోమం, రూ. వేయి టిక్కెట్‌తో లక్ష్మీ హోమం నిర్వహిస్తున్నారు. ఎక్కువ మంది భక్తులు ఈ రెండు హోమాలను ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగా రూ. వేయి టిక్కెట్‌తో లక్ష్మీ ప్రయోక్త ఆయుష్యహోమం నిర్వహించాలని నిర్ణయించారు. శనివారం నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు ఈఓ అజాద్ తెలిపారు. దాత బట్టు పర్వతయ్య దంపతులు నిర్మించిన ఆయుష్యహోమ మండపంలో హోమాన్ని రోజూ ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో హోమం నిర్వహించుకునే భక్తులు రూ.1,116 చెల్లించాలి.



మందలో ఒక్కడిగా కాదు.. కోటిలో ఒక్కడిగా ఎదగాలి



వరప్రసాదరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఆదిత్య యాజమాన్యం

- మారుతున్న టెక్నాలజీతో పాటు విద్యార్థుల్లో మార్పు రావాలి
- సమాజ అభివృద్ధికి తోడ్పడాలి
- వ్యవస్థలో లోపాలను సవరించాలి
- శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు వరప్రసాద్‌రెడ్డి

గండేపల్లి: మందలో ఒక్కడిగా కాకుండా కోటిలో ఒక్కడిగా ఎదగాలని శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ కేఐ వరప్రసాదరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని సూరంపాలెం ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసీ కళాశాలల ఆధ్వర్యాన రెండు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి సదస్సులో చివరి రోజైన శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి వ్యవస్థలో లోపాలను సవరించేందుకు విద్యార్థుల ప్రయత్నం, ఆలోచన విధానాల్లో మార్పు రావాలని అన్నారు. ఆ మార్పు సమాజాభివృద్ధికి తోడ్పడేలా ఉండాలని, విద్యతో పాటు సమాజానికి ఉపయోగపడాలని హితవు పలికారు. ఫొటో, వీడియో, రేడియో, టార్చ్ తదితర సౌకర్యాలతో మన జేబులో ఇమిడిపోయే విధంగా ఆవిష్కృతమైన సెల్‌ఫోన్ నిత్య జీవితంలో ఒక భాగమైందని, అటువంటి ఆవిష్కరణలు చేయగలిగే స్థాయికి ఎదగాలని సూచించారు.

'థింకింగ్ పీపుల్' (ప్రజల గురించి ఆలోచించడం) విధానాన్ని ఎంచుకోవాలని అన్నారు. సమాజానికి మనం ఏం చేస్తున్నాం అనే ఆలోచనతో ముందుకు సాగాలని, సమాజ సేవకు రాజకీయంగా కూడా రాణించవచ్చునని వరప్రసాదరెడ్డి చెప్పారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న కేంద్ర రక్షణ శాఖ సైంటిఫిక్ అడ్వైజర్ జి.సతీష్‌రెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి ఏకే ఖాన్ మాట్లాడుతూ, కష్టపడి చదవడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థితికి చేరవచ్చని అన్నారు. అనంతరం వరప్రసాదరెడ్డి దంపతులను ఆదిత్య యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఎం.విలియం కారె, హైదరాబాద్ ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్, నైపర్ మొహాలి, మాజీ డైరెక్టర్ ఎ.రఘురాంరావు, ఆదిత్య కళాశాలల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఎస్.రామకృష్ణ, కె.రవిశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ప్రత్యేకాధికారిగా చంద్రశేఖర్ ఆజాద్



అన్నవరం: విజయవాడలోని శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో వచ్చే నెల 15 నుంచి 23వ తేదీ వరకూ జరిగే దసరా ఉత్సవాల ప్రత్యేక అధికారిగా అన్నవరం దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ నియమితులయ్యారు. ఈ మేరకు దేవదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

మృత్యుపాశం

- బోరు మరమ్మతుల్లో అపశ్రుతి
- కరెంటు వైర్లకు తగిలిన ఇనుప స్టాండ్
- ముగ్గురి దుర్మరణం
- మూడు కుటుంబాల్లో విషాదం

జగ్గంపేట: చేస్తున్న పనిలో ఎంతో అనుభవం ఉన్నా.. పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించలేకపోయారు.. మృత్యుదేవత తమ తలల పైనే.. విద్యుత్ తీగల రూపంలో 'పాశం' పట్టుకుని కాచుకుని ఉందని తెలుసుకోలేకపోయారు.. ఫలితంగా మూడు నిండు ప్రాణాలు అక్కడికక్కడే గాల్లో కలసిపోయాయి. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపూడి గ్రామ శివారు సీతారాంపురం, గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ సరిహద్దుల్లో జరిగిన ఈ ఘోర సంఘటన మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఆయా గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. వివరాలివీ..

సంతర్పణ వేళ..

గణపతి నవరాత్రుల సందర్భంగా సీతారాపురంలో సంతర్పణ ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా ఆ సందడిలో హడావుడిగా ఉన్నారు. గ్రామానికి చెందిన యువ రైతు గల్లా నాగరాజు (25) కూడా అక్కడే ఉన్నాడు. అతడికి ఉప్పలపాడు పరిధిలో పామాయిల్ తోట ఉంది. అందులోని బోరు ఇటీవల పాడైంది. ఈ విషయాన్ని బోర్లు మరమ్మతు చేసే జగ్గంపేటకు చెందిన కిల్లి నాగేశ్వరరావు(41)కు నాగరాజు తెలియజేశాడు. సీతారాంపురంలో సంతర్పణ జరుగుతున్న సమయంలోనే నాగేశ్వరరావు, అతడికి సహాయకుడిగా కిర్లంపూడి మండలం బూరుగుపూడికి చెందిన ఆటో డ్రైవర్ బొదిరెడ్డి సూరిబాబు (40) బోరు మరమ్మతు చేసేందుకు పామాయిల్ తోటకు చేరుకున్నారు. వారు ఫోను చేయడంతో సంతర్పణ హడావుడిలో ఉన్న నాగరాజు.. పొలానికి వెళ్లి గునం ఇచ్చి, ఐదు నిమిషాల్లో వచ్చేస్తానంటూ స్నేహితులకు చెప్పి బయలుదేరాడు.

స్టాండ్ నిలబెడుతూండగా..

నాగరాజు, నాగేశ్వరరావు, సూరిబాబు కలసి పామాయిల్ తోటలో బోరు మరమ్మతు చేసేందుకు వీలుగా మూడు ఇనుప గొట్టాలతో ఉన్న స్టాండ్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. సరిగ్గా ఆ స్థలానికి పైనే 11 కేవీ విద్యుత్ వైర్లు ఉన్నాయి. ఈ క్రమంలో ఊహించని విధంగా ఆ విద్యుత్ తీగలకు ఆ ఇనుప గొట్టాలు తగలడంతో ముగ్గురూ ఒక్కసారిగా తీవ్ర విద్యుదాఘాతానికి గురై, అక్కడికక్కడే కుప్పకూలి, మృతి చెందారు. నాగరాజుతో పాటు మరో ఇద్దరు పామాయిల్ తోటలో కరెంట్ షాక్‌తో మృతి చెందారనే సమాచారం కొద్ది నిమిషాల్లోనే తెలియడంతో సీతారాంపురం గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీంతో సంతర్పణ పనులు వదిలేసి, అందరూ సంఘటన స్థలానికి పరుగు తీశారు. సమాచారం అందుకున్న సీఐ సూర్య అప్పారావు, జగ్గంపేట, గండేపల్లి ఎస్సైలు నాగార్జునరాజు, గణేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివిధ పార్టీల నేతలు జ్యోతుల నెహ్రూ, పాటంశెట్టి సూర్యచంద్ర తదితరులు అక్కడకు చేరుకుని మృతుల కుటుంబాలను ఓదార్చారు. గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేరుకుని, బోరున విలపించారు. మృతుడు కిల్లి నాగేశ్వరరావు కుటుంబానికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చొరవతో ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం మంజూరు చేసింది. వైఎస్సార్ సీపీ నాయకులు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

విద్యుత్ వైర్ల కింద ఏవైనా పనులు చేయాలంటే ఆ లైన్లలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలుపు చేసేందుకు లైన్‌మన్ నుంచి లైన్ క్లియర్ (ఎల్‌సీ) తీసుకోవాలి. అయితే ఈ సంఘటనలో తమ నుంచి ఎల్‌సీ తీసుకోలేదని ఆ శాఖ అధికారులు చెప్పారు. ఎల్‌సీ తీసుకున్నా విద్యుత్ సరఫరా చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందంటూ కొంత మంది అంటున్నారని, అది వాస్తవం కాదని అధికారులు చెప్పారు.

తెగిపోయిన ఆధారం

మరో మృతుడు బొదిరెడ్డి సూరిబాబు ఆటో నడుపుతూ, బూరుగుపూడిలో కూరగాయలు మోస్తూ, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఒక కుమార్తెకు పెళ్లి చేశాడు. మరో కుమార్తె, కుమారుడు చదువుకుంటున్నారు. ఎటువంటి ఆస్తిపాస్తులూ లేవు. సూరిబాబు మృతితో ఆ కుటుంబం జీవనాధారాన్ని కోల్పోయింది.

మృత్యువు పిలిచింది

ఈ ప్రమాదంలో ఇంకో మృతుడు గల్లా నాగరాజు డిగ్రీ వరకూ చదువుకున్నాడు. వ్యవసాయంపై మక్కువ. రెండేళ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. తండ్రి లేడు. తల్లి, అన్న, అక్క ఉన్నారు. నాగరాజుకు త్వరలోనే వివాహం చేద్దామని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఇంతలోనే అతడి జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది. గుడి వద్ద ఉన్న నాగరాజును మృత్యువు పిలిచి, తీసుకువెళ్లిందని స్నేహితులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మృతులు గల్లా నాగరాజు, కిల్లి నాగేశ్వరరావు, బొదిరెడ్డి సూరిబాబు (పాత చిత్రాలు)



ముగ్గురిని బలి తీసుకున్న విద్యుత్ లైను

అనుభవమున్నా.. మృత్యువుదే పైచేయి

ఈ సంఘటనలో మృతుడు కిల్లి నాగేశ్వరరావు బోర్లు మరమ్మతులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆస్తిపాస్తులేవీ లేవు. ఈ పనుల్లో అతడికి ఎంతో అనుభవం ఉంది. ఎటువంటి పరిస్థితులున్నా చాకచక్యంగా బోర్లు రిపేరు చేయడంలో దిట్ట. కరెంటు వైర్లు ఉన్నప్పటికీ చాలా జాగ్రత్తగా బోరు రిపేరు చేస్తాడని చాలా మంది చెబుతున్నారు. అయితే అతడి అనుభవం కన్నా మృత్యువుదే పైచేయి అయ్యింది. నాగేశ్వరరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లలు ఇటీవలే డిగ్రీ పూర్తి చేశారు. నాగేశ్వరరావు మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.



పామాయిల్ తోటలో మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



సీతారాంపురంలో నాగరాజు ఇంటి వద్ద రోదిస్తున్న బంధువులు

'స్థాయీ' సమావేశాల్లో సమస్యలపై చర్చ



స్థాయీ సంఘాల సమావేశాల్లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

కాకినాడ సిటీ: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. 1, 2, 4, 7 స్థాయీ సంఘాల సమావేశాలకు జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మూడో సంఘానికి వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, ఐదో సంఘానికి రొంగల పద్మావతి, ఆరో స్థాయీ సంఘానికి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షత వహించారు. మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ఆమోదించడంపై ప్రధాని నరేంద్ర మోదీ, మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీలు తదితరులకు జెడ్పీటీసీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 2025 నాటికి ఇంటింటికీ కుళాయిలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శ్రీనివాస్ సభ్యులకు వివరించారు. జగనన్న కాలనీలో జల్ జీవన్ మిషన్ పనులు చేపడుతున్నామని, నాలుగు ట్యాంకుల నిర్మాణం పూర్తయ్యిందని, అవసరమైన చోట్ల టెండర్లు పిలిచి కొత్త ట్యాంకులు మంజూరు చేసి, పైపులైన్లు వేస్తున్నామని తెలిపారు. రావులపాలెం, ఉప్పలగుప్తం, రౌతులపూడి జెడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల విషయంలో ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. ఎంపీడీఓల ద్వారా పనుల మంజూరు వివరాలు తమకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ విప్పర్తిని కోరారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు డెంగీ, మలేరియా, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులను సభ్యులు కోరారు. జిల్లాలో ఇంకా బాగు చేయని రోడ్లకు వెంటనే మరమ్మతులు పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. జిల్లాలో 59 పనులకు అనుమతులు వచ్చాయని, అక్టోబర్, నవంబర్ నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ ఎ.రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో వీఆర్‌ఓ

- రూ.6 వేల లంచం డిమాండ్
- రైతు నుంచి తీసుకుంటూండగా అరెస్టు



విలేకర్లకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య

కాజులూరు: కాకినాడ జిల్లా కాజులూరు మండలం బందనపూడి వీఆర్‌ఓ పామర్తి సూర్యచంద్రరావు ఏసీబీ వలలో చిక్కాడు. వివరాలివీ.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం చెల్లూరుకు చెందిన తలాటం వెంకటేష్ ఇటీవల బందనపూడిలో 30 సెంట్ల పొలం కొనుగోలు చేసి, పట్టాదారు పాసు పుస్తకానికి దరఖాస్తు చేసుకున్నారు. దాని సంతకం చేయడానికి వీఆర్‌ఓ సూర్యచంద్రరావు రూ.6 వేల లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు రాజమహేంద్రవరం ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య ఆధ్వర్యాన అధికారులు శనివారం బందనపూడి చేరుకున్నారు. వారి సూచనల ప్రకారం రైతు తలాటం వెంకటేష్ వీఆర్‌ఓ సూర్యచంద్రరావు వద్దకు వెళ్లి డబ్బులు తెచ్చానని, పట్టాదారు పాసు పుస్తకం దరఖాస్తుపై సంతకం చేసి ఇవ్వాలని అడిగారు. ఆర్యావటం గ్రామం కోళ్లతూము సెంటర్ వద్దకు రావాలని ఆ రైతుకు వీఆర్‌ఓ సూచించాడు. తలాటం వెంకటేష్ అక్కడకు వెళ్లి వీఆర్‌ఓ సూర్యచంద్రరావుకు డబ్బులు ఇస్తూండగా హఠాత్తుగా అక్కడకు చేరుకున్న ఏసీబీ అధికారులు అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడిని కాజులూరు తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్లి రెవెన్యూ అధికారుల సమక్షంలో విచారణ చేసి, కోర్టుకు తరలించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 14400 లేదా రాజమహేంద్రవరంలోని తమ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య తెలిపారు. ఈ దాడిలో ఇన్‌స్పెక్టర్లు వాసుకృష్ణ, బి.శ్రీనివాసరావు, వై.సతీష్, విల్సన్ పాల్గొన్నారు.



లంచంతో ఏసీబీకి పట్టుబడిన వీఆర్‌ఓ సూర్యచంద్రరావు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిర మరియు చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) & 6 (2) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిర & చరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు దిగువన వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 13.10.2023, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.

1. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) M/s. శ్రీ వరలక్ష్మి రైస్ అండ్ జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, ... సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533 005 ... బకాయి మొత్తం: తేది. 31.08.2023 నాటికి రూ. 2,86,73,992/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

రిజర్వు ధర: రూ. 43,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 43,000/-

రిజర్వు ధర: రూ. 16,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 16,000/-

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8985650225

2. రిజర్వు ధర: రూ. 66,82,000/- ... రిజర్వు ధర: రూ. 1,18,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,80,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,18,000/-

అస్తి నెం-3: ... రిజర్వు ధర: రూ. 1,10,00,000/- (అక్షరాల ఒక కోటి పది లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు సొమ్ము: రూ. 11,00,000/- (అక్షరాల పదకొండు లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,10,000/- (అక్షరాల ఒక లక్ష పది వేల రూపాయలు మాత్రమే)

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8985650225

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ చరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు, ఎన్.హెచ్.రోడ్డు, ... ఎస్.నెం. 525/3, 525/5, 525/7 నందు గల M/s. శ్రీ గౌతమ్ సురేష్ రైస్ ఇండస్ట్రీస్ యొక్క రైస్ మిల్లు ప్లాంట్ & మిషనరీ.

No	DESCRIPTION OF ITEMS & PURPOSE	Qty	No	DESCRIPTION OF ITEMS & PURPOSE	Qty
1	Pre Cleaner - 2 Nos, Chain & Belt Conveyor2nos, Bucket elevator-3 Nos (50"80' & 70') and Field Cabling including erecting	Ls	17	Length Grader	1
2	Para Boiled and Dryer Machinery with 12 SS cooking conical Tanks including erection .2Sets	2 Sets	18	Polisher with 75 HP motor, Rice Multi Grader 8MT2 Nos with blower and attachments.	Ls
3	Blower, SS tanks-6 Nos, Bucket Elevators- 6 Nos, Structure and fabrication for Para boiled Unit	Ls	19	Gravity Fed Electronic net weighing and Bagging System	Ls
4	FBC Boiler with husk feeding binny, water tank, dust collector and electrical Panel Board including Fabrication and Erection	Ls	20	Electric Motors	
5	Optical Sortex Machine with Blower and accessories including erecting and commissioning	1	21	Single Stage Screw Compressor, Dryer, Vertical Air Receiver, General Purpose Filter	1 Set
6	Vertical Rice Whitener VTA with Airlock system.	3	22	Fabrication material - Plates, Angles, Channels, Sheets etc. For MS Bins and Structures	Ls
7	Polisher- Silky with motor and Airlock	2	23	Machinery Installation Charges	1 Job
8	De- Stoner with blower and Airlock	1		2.Utilities and Services (Pipe Fittings & Insulations etc)	
9	Husker	2	24	Weigh Bridge	1
10	Aspirator	2	25	Water Treatment System with Control Panel boards	Ls
11	Paddy Separator - Oscillation type.	1	26	Diesel Generator Set	1
12	Rotary Sifter	1	27	Electrical LT Panel Boards with erection charges	1 Set
13	Rice Sheller	1	28	Electrical Works: Cable Systems with Copper Wire	1 Job
14	Thickness Grader	1	29	Transformer	1
15	Paddy Cleaner with blower and airlock system	1	30	Surveillance Cameras and office furniture	Ls
16	Pre Cleaner with motor in Raw Rice processing Unit.	1	31	ETP - MS Structure, Monoblock Pumps, Submersible Pumps and Pipe Line.	Ls
			32	MS and Tractor Scrap	Lot

రిజర్వు ధర: రూ. 2,54,00,000/- (అక్షరాల రెండు కోట్ల యాభై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు సొమ్ము: రూ. 25,40,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,54,000/- (అక్షరాల రెండు లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8985650225

3. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). M/s. సాయియున్నా ఎగ్జిమ్స్, ... కాకినాడ-533001 ...

రిజర్వు ధర: రూ. 41,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 41,000/-

రిజర్వు ధర: రూ. 31,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 31,000/-

రిజర్వు ధర: రూ. 63,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 63,000/-

రిజర్వు ధర: రూ. 43,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 43,000/-

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8885633345

ఇ-వేలం తేది & సమయం: 27.10.2023, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన.

4. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) M/s శ్రీ జయలక్ష్మి రైస్ మిల్లు, ... చేబ్రోలు గ్రామం, గొల్లప్రోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533 449 ... బకాయి మొత్తం: తేది. 31.08.2023 నాటికి రూ. 8,08,52,310/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ చరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా-533 449, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం, ... సర్వే నెం. 446, డోర్ నెం. 6-159 గల M/s శ్రీ జయలక్ష్మి రైస్ మిల్లు యొక్క ప్లాంట్ & మిషనరీ.

No	DESCRIPTION OF ITEMS & PURPOSE	Qty	No	DESCRIPTION OF ITEMS & PURPOSE	Qty
1	Chimney	1	20	Cyclone bran discharge with bends	1 set
2	Chimney errection including ID Fan and accessaries, Ducting Fabrication with Material & Installation Charges	1	21	Elevator – 11 Nos	11
			22	Panel board with cables	1 set
3	2 Ton PH Thermax Boiler	1	23	Husk Blower with 5 HP Drive Motors	1 set
4	32 Tons Capacity Para boiled Drier Unit Stracture	1 Unit	24	Paddy Vibrating sieve with 2 HP Drive Motor-1 No	1
5	32 Tons S.S.P.B.Unit Tanks, Pipes & fittings	1	25	M.S. Fabricated bins-4 Nos	4
6	52 Ton M.S.Bunker-3 Nos	3	26	De Stoner with 7.5 HP Drive Motor, Make : Venkateswara	1
7	Paddy Cleaner	1	27	M.S.Fabricated ladders -2 Nos	2
8	64 Feets Elevators	1 set	28	Paddy Loading Elevator, 60 feet with gear box 7.5 HP Drive Motor	1 set
9	32 Ton Raw Paddy Drier Unit structure	1 set			
10	Rice Mill Equipment , 32MT Drier body made of 2.5mm sheet SS202 and parts made of 2.0mm (SS) including accessories	1 set	29	Rice Polish Cone, Make: Annapurna Eng. Works	1
			30	Erection & Miscellaneous Works	1 job
			31	Electrical Panel boards (M/s. Shanmukh Agro Tech)	1
11	Supply & Erection of Electrical works	1 Job	32	Electronic Weigh Bride (M/s. Weltex)	
12	Rubber sheller with 12.5 HP Driver motor , Model : Pneumatic, Make : Venkateswara year 2013	1	33	Godrej Cupboards (Scrap condition)	3
13	Paddy Seperator 2013	1	34	Wooden Cupboards (2 small & 2 large – damaged condition)	4
14	Whitners with 40 HP Drive Motors, Capactiry-4 Tons, Make : Miltec-2013	1			
15	Silky Polishing Machine with 60 HP Drive Motor-1 No	1	35	Wooden Tables – 2 Small , 1 medium & 2 larges 9 damaged condition)	4
16	Husk Aspirator	1	36	Executive Charis – old & used	10
17	Multi Rice Grader	1	37	Plastic Chairs (old & used ones) PVC	4
18	Reciprocation Air compressor with 3 HP Drive Motor-1 No	1	38	Desk Top Computers (Scrap condition)	2 set
			39	TV monitor	1
19	Dust Blower with 12.5 HP Motor-1 No	1	40	Split Air Conditioners (Non working condition – Blue Star)	2

రిజర్వు ధర: రూ. 50,00,000/- (అక్షరాల యాభై లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు సొమ్ము: రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8885633345

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. 1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును. 2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ చదువుకు క్లిక్ చేయండి. 3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిగణించబడును.

తేది : 20.09.2023, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా